కాంగ్రెస్ దుష్ప్రచారంపై ఫిర్యాదు

బీఆర్ఎస్‌పై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేతలు, అనుచరులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకులు శనివారం సైబర్‌క్రైమ్ ఏసీపీ శివమారుతికి ఫిర్యాదు చేశారు. రేవంత్‌రెడ్డి సర్కారుపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దృష్టిమళ్లించేందుకే కేసీఆర్, కేటీఆర్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తూ పోస్టులు పెడుతున్నారని ఏసీపీ దృష్టికి తీసుకెళ్లారు. విచారణ చేపట్టి బాధ్యులపై కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో సుశీలారెడ్డి, మెట్టుగూడ కార్పొరేటర్ రాసురి సునీత, కీర్తిలతాగౌడ్, మంజుల ఉన్నారు.

తిరుమల ఘటనలపై కేంద్ర హోంశాఖ విచారణ

టీటీడీ వ్యవహారాల్లో తొలిసారిగా జోక్యం

హైదరాబాద్, జనవరి 18 (నమస్తే తెలంగాణ): తిరుమలలో ఇటీవల చోటుచేసుకున్న తొక్కిసలాట, లడ్డూ కౌంటర్‌లో అగ్ని ప్రమాద ఘటనలపై కేంద్ర హోంశాఖ సీరియస్ అయింది. కేంద్ర హోంశాఖ అదనపు కార్యదర్శి సంజీవ్‌కుమార్ జిందాల్ ఆది, సోమవారాల్లో తిరుమలలో పర్యటించనున్నారు. వరుస ఘటనలపై నివేదిక ఇవ్వాలని టీటీడీ అధికారులను శనివారం ఆయన ఆదేశించారు. టీటీడీ వ్యవహారాల్లో కేంద్ర హోంశాఖ తొలిసారి జోక్యం చేసుకోవడం చర్చనీయాంశమైంది. బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనని టీటీడీ అధికారవర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది.

అట్టహాసంగా ఇండో-యూఎస్ సైంటిఫిక్ కన్వెన్షన్

సుల్తాన్‌బజార్: అమెరికా వైద్య విద్యాలయాల్లో వేలాది మంది తెలంగాణ విద్యార్థులు విద్య అభ్యసించడం గర్వంగా ఉందని అమెరికన్ కాన్సులేట్ కౌన్సిల్ జనరల్ జెన్నిఫర్ లారెన్స్ పేర్కొన్నారు. శనివారం ఏఐజీ దవాఖానలో అమెరికా అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్, అమెరికన్ హార్ట్ అసోసియేషన్, ఐఎంఏ, ఏఐజీ సంయుక్తాధ్వర్యంలో ఇండో-యూఎస్ సైంటిఫిక్ కన్వెన్షన్ అట్టహాసంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెన్నిఫర్ లారెన్స్ మాట్లాడుతూ.. ఇండో-అమెరికన్ శాస్త్ర సాంకేతిక భాగస్వామ్యం ప్రజల ఆరోగ్యం, వాతావరణ మార్పులు, స్థిరమైన అభివృద్ధి తదితర గ్లోబల్ సమస్యల పరిష్కారానికి కీలకంగా మారుతుందని తెలిపారు. ఇది రెండు దేశాల ఆర్థికాభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పురోగతిలోనూ సహాయపడుతుందని పేర్కొన్నారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ద్వారకానాథ్‌రెడ్డి, అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ వేమూరి మూర్తి, అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్ ఆఫ్ ఇండియా ఆరిజన్ అధ్యక్షుడు డాక్టర్ సతీశ్ కత్తుల, ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అశోక్, ఏఐజీ దవాఖాన డైరెక్టర్ జీవీ రావు, కార్డియాలజీ డైరెక్టర్ డాక్టర్ నరసింహన్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రతి 10-20 నిమిషాల ప్రయాణ దూరంలో సీపీఆర్ సెంటర్లు ఉండాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరికీ సీపీఆర్‌పై అవగాహన కల్పించాల్సి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కన్వెన్షన్‌కు విచ్చేసిన వివిధ రంగాల నిపుణులకు ఏఐజీ దవాఖాన చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఏసీబీ విచారణకు ఏస్ నెక్ట్స్ జెన్ డైరెక్టర్

అనిల్‌ను రెండున్నర గంటలు ప్రశ్నించిన అధికారులు

హైదరాబాద్, జనవరి 18 (నమస్తే తెలంగాణ): ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో ఏస్ నెక్ట్స్ జెన్ సంస్థ డైరెక్టర్ అనిల్ శనివారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) విచారణకు హాజరయ్యారు. ఉదయం హాజరుకావల్సిన ఆయన తన న్యాయవాదితో కలిసి మధ్యాహ్నం ఏసీబీ కార్యాలయానికి వచ్చారు. అనంతరం అధికారులు దాదాపు రెండున్నర గంటలపాటు అనిల్‌ను ప్రశ్నించారు. ఈ కేసులో ఏసీబీ ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్, ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిని విచారించిన విషయం తెలిసిందే.

రాష్ట్రానికి 3,500 కోట్ల పెట్టుబడులు

డాటా సెంటర్ ఏర్పాటుకు సింగపూర్ సంస్థ ఒప్పందం

హైదరాబాద్, జనవరి 18 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నగరం డాటా సెంటర్ల రాజధానిగా అవతరించనున్నదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో గ్లోబల్ డాటా సెంటర్ ఏర్పాటు కోసం రూ.3,500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సింగపూర్‌కు చెందిన ఎస్టీ టెలీమీడియా సంస్థ ముందుకొచ్చిందని, ముచ్చర్ల సమీపంలోని మీర్‌ఖాన్‌పేటలో ఏఐ అధారిత డాటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నదని వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్నట్టు తెలిపారు. శనివారం ఆయన మంత్రి శ్రీధర్‌బాబు, అధికారులతో కలిసి రెండో రోజు సింగపూర్‌లో పర్యటించారు.

త్వరలో అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ

- **కోహెచ్‌బీ తరహాలో ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఇండ్ల నిర్మాణం**
- **మంత్రి పొంగులేటితో హిమాచల్‌ప్రదేశ్ మంత్రి రాజేశ్ ధర్మాని భేటీ**

హైదరాబాద్, జనవరి 18 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో త్వరలో అందుబాటు ధరల్లో ఇండ్ల పాలసీ (అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ)ని తీసుకొస్తామని రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి రాజేశ్ ధర్మాని శనివారం సచివాలయంలో మంత్రి పొంగులేటితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మధ్యతరగతి ప్రజల కోసం ఓఆర్ఆర్, రీజనల్ రింగ్ రోడ్డు మధ్య కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు తరహాలో ఇండ్ల నిర్మాణాలను చేపట్టబోతున్నట్టు తెలిపారు. వంద ఎకరాల్లో టౌన్‌షిప్‌లు నిర్మించి ఇస్తామని, ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో వీటిని నిర్మించనున్నట్టు వివరించారు.

కలెక్టరేట్‌కు 'మంచు' పంచాయితీ

అదనపు కలెక్టర్ ముందు హాజరైన మనోజ్

రంగారెడ్డి, జనవరి 18 (నమస్తేతెలంగాణ) : రంగారెడ్డి జిల్లా పహాడీషరీఫ్ సమీపంలో ఉన్న తన ఆస్తులను కొట్టేయటానికి కొంతమంది ప్రయత్నిస్తున్నారంటూ సినీ నటుడు మంచు మోహన్‌బాబు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సీనియర్ సిటిజన్ ఫోరంలో దరఖాస్తు పెట్టుకున్నారు. కొంతకాలంగా సినీనటుడు మోహన్‌బాబు కుటుంబంలో ఆస్తులకోసం పెద్ద ఎత్తున గొడవలు జరుగుతున్న విషయం విదితమే. మోహన్‌బాబు రెండో కుమారుడు మంచు మనోజ్ తన ఆస్తులు తనకు ఇవ్వాలంటూ చేసిన ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అందులో భాగంగానే మోహన్‌బాబు తాను సంపాదించుకున్న ఆస్తులపై తనకే హక్కు కల్పించాలంటూ కలెక్టరేట్‌లో దరఖాస్తు చేసుకున్నాడు. ఈ విషయంపై మంచు మనోజ్ శనివారం వ్యక్తిగత కార్యదర్శితో కొంగరకలాన్ సమీపంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ ఎదుట హాజరై తన వాదనను వినిపించారు.

సివిల్ వివాదాల్లో జోక్యం వద్దు

- **ప్రవర్తనతో పోలీసు ప్రతిష్ట పెంచాలి**
- **41 మంది పోలీసు అధికారులకు డీజీపీ హితబోధ**

హైదరాబాద్, జనవరి 18 (నమస్తే తెలంగాణ): స్టేషన్లకు వచ్చే బాధితులతో పోలీసులు మంచిగా మెసులుకోవాలని, ఈ విషయంలో ఎస్‌హెచ్‌వోలు కిందిస్థాయి సిబ్బందిని తీర్చిదిద్దాలని డీజీపీ జితేందర్ పేర్కొన్నారు. పోలీసు వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా నడుచుకోవాలని తెలిపారు. డీజీపీ కార్యాలయంలో వివిధ జిల్లాల నుంచి ఎంపిక చేసిన 41 మంది పోలీసు ఉన్నతాధికారులకు శనివారం ఒక రోజు శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ పోలీసు ప్రతిష్ట పెంపొందించడం కోసం ప్రజలతో సత్ప్రవర్తనతో మెలగాలని తెలిపారు. మహిళలపై జరుగుతున్న హింసను నిరోధించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సివిల్ విభాగాల పనుల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ మహేశ్ ఎం భగవత్, ఏఐజీ రమణ కుమార్, అడిషనల్ డీసీపీలు అశోక్, సత్యనారాయణ, శిక్షణ బృందం తదితరులు పాల్గొన్నారు.

SANKRANTI BLOCK BUSTER
విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్	మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
పీవీఆర్ ఆర్.కె - బంజారాహిల్స్	మిరజ్ సినిమాస్ - చందానగర్
పీవీఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
పీవీఆర్ ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	లక్ష్మీనరసింహా - మియాపూర్
పీవీఆర్ నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి	ఎఎంఆర్ - మౌలాలి
పీవీఆర్ గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ - అత్తాపూర్
పీవీఆర్ పివిఆర్ - ఎర్రమంజిల్	సినీ స్క్వేర్ - ఉప్పల్
పీవీఆర్ పివిఆర్ - మూసారంబాగ్	ఎం.జె.ఆర్ - నారపల్లి
పీవీఆర్ ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ - కూకట్‌పల్లి
పీవీఆర్ ఐకాన్ - హైటెక్ సిటీ	ఏషియన్‌రాధిక - కాప్రా
పీవీఆర్ ATRIUM మాల్ -గచ్చిబౌలి	సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
పీవీఆర్ PRISM మాల్ - గచ్చిబౌలి	ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి	ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
CCPL - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
డి.ఎల్.ఎస్ - ఉప్పల్	విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
మంత్రామాల్ - అత్తాపూర్	టివోలి - సికింద్రాబాద్
సుధ - శాలిబండ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి	షా కాంప్లెక్స్ - చింతల్
ఐనాక్స్ - బంజారాహిల్స్	ప్లాటినమ్ - అమీర్‌పేట్
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ	మూవీటైమ్ స్కైమాల్ - సనత్‌నగర్
ఎం.పి.మాల్ - కాచిగూడ	మూవీటైమ్ ప్లాటినమ్ - గచ్చిబౌలి
సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ	సినీమార్ట్ - ఆర్.సి.పురం
అశోక ఎ/సి - వై.జంక్షన్	జెపి ఎ/సి - చందానగర్
మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్	మరియు మీ అభిమాన థియేటర్లలో

THE KING OF SANKARANTHI
BLOCK BUSTER HUNTING
విజయవంతమైన 2వ వారం

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్	మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
పీవీఆర్ ఆర్.కె - బంజారాహిల్స్	మిరజ్ సినిమాస్ - చందానగర్
పీవీఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
పీవీఆర్ ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	లక్ష్మీనరసింహా - మియాపూర్
పీవీఆర్ నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి	ఎఎంఆర్ - మౌలాలి
పీవీఆర్ గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ - అత్తాపూర్
పీవీఆర్ పివిఆర్ - ఎర్రమంజిల్	సినీ స్క్వేర్ - ఉప్పల్
పీవీఆర్ పివిఆర్ - మూసారంబాగ్	ఎం.జె.ఆర్ - నారపల్లి
పీవీఆర్ ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ - కూకట్‌పల్లి
పీవీఆర్ ఐకాన్ - హైటెక్ సిటీ	ఏషియన్‌రాధిక - కాప్రా
పీవీఆర్ ATRIUM మాల్ -గచ్చిబౌలి	సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
పీవీఆర్ PRISM మాల్ - గచ్చిబౌలి	ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి	ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
CCPL - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
డి.ఎల్.ఎస్ - ఉప్పల్	విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
మంత్రామాల్ - అత్తాపూర్	టివోలి - సికింద్రాబాద్
సుధ - శాలిబండ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి	షా కాంప్లెక్స్ - చింతల్
ఐనాక్స్ - బంజారాహిల్స్	ప్లాటినమ్ - అమీర్‌పేట్
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ	మూవీటైమ్ స్కైమాల్ - సనత్‌నగర్
ఎం.పి.మాల్ - కాచిగూడ	మూవీటైమ్ ప్లాటినమ్ - గచ్చిబౌలి
సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ	సినీమార్ట్ - ఆర్.సి.పురం
అశోక ఎ/సి - వై.జంక్షన్	జెపి ఎ/సి - చందానగర్
మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్	మరియు మీ అభిమాన థియేటర్లలో

BLOCK BUSTER
PONGALUU
నేడే చూడండి



సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
SVC CINEMAS యాదగిరి 70 ఎ/సి - సంతోష్‌నగర్
Dolby Atmos 4k Laser Projection
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్	మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
పీవీఆర్ ఆర్.కె - బంజారాహిల్స్	మిరజ్ సినిమాస్ - చందానగర్
పీవీఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
పీవీఆర్ ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	లక్ష్మీనరసింహా - మియాపూర్
పీవీఆర్ నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి	ఎఎంఆర్ - మౌలాలి
పీవీఆర్ గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ - అత్తాపూర్
పీవీఆర్ పివిఆర్ - ఎర్రమంజిల్	సినీ స్క్వేర్ - ఉప్పల్
పీవీఆర్ పివిఆర్ - మూసారంబాగ్	ఎం.జె.ఆర్ - నారపల్లి
పీవీఆర్ ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ - కూకట్‌పల్లి
పీవీఆర్ ఐకాన్ - హైటెక్ సిటీ	ఏషియన్‌రాధిక - కాప్రా
పీవీఆర్ ATRIUM మాల్ -గచ్చిబౌలి	సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
పీవీఆర్ PRISM మాల్ - గచ్చిబౌలి	ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి	ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
CCPL - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
డి.ఎల్.ఎస్ - ఉప్పల్	విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
మంత్రామాల్ - అత్తాపూర్	టివోలి - సికింద్రాబాద్
సుధ - శాలిబండ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి	షా కాంప్లెక్స్ - చింతల్
ఐనాక్స్ - బంజారాహిల్స్	ప్లాటినమ్ - అమీర్‌పేట్
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ	మూవీటైమ్ స్కైమాల్ - సనత్‌నగర్
ఎం.పి.మాల్ - కాచిగూడ	మూవీటైమ్ ప్లాటినమ్ - గచ్చిబౌలి
సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ	సినీమార్ట్ - ఆర్.సి.పురం
అశోక ఎ/సి - వై.జంక్షన్	జెపి ఎ/సి - చందానగర్
మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్	మరియు మీ అభిమాన థియేటర్లలో